సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్‌లో రూ.80 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌తో కలిసి గురువారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దశలవారీగా డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్, జీహెచ్ఎంసీ అధికారులు వినీల్ గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, బీఆర్ఎస్ నేతలు జెల్లి మోహన్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



ఉప్పల్: ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి తన నివాసంలో గురువారం 12 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, విజయకుమార్, సాయికిరణ్, బజారు జగన్నాథ్ గౌడ్, కంది శ్రవణ్, ఆగం రెడ్డి, పద్మావతి కాలనీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం



రామంతాపూర్ : అయ్యప్ప స్వామి ఆలయ పునర్నిర్మాణానికి మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు రూ. 2 లక్షల 50 వేలను గురువారం విరాళంగా ఆలయ ప్రతినిధి మురళీధర్ లాయర్‌కు అందజేశారు. కార్యక్రమంలో నగేశ్ గుప్తా, రాజిరెడ్డి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



మల్లాపూర్: ఓల్డ్‌మల్లాపూర్‌లో సీసీ రోడ్డు పనులను మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రామారావు, స్థానిక నేతలు పీఆర్. ప్రవీణ్, దయాకర్ రెడ్డి, పల్లె కుమార్ యాదవ్, లక్ష్మీపతి, రాపోలు శ్రీను, రఘు, రాము తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ రజతోత్సవ వేడుకలు

రామంతాపూర్ : గోఖలేనగర్‌లోని అయ్యప్ప ఆలయ రజతోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం నిర్వహించిన స్వామివారి స్పర్శ పూజ దర్శనానికి కార్పొరేటర్ బండారు శ్రీవాణి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మురళీధర్ నాయర్, రేవు నరసింహతో పాటు వంగాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సిలిండర్ ధరల పెంపును నిరసిస్తూ ధర్నా

మల్కాజిగిరి: సిలిండర్ ధరల పెంపును నిరసిస్తూ మల్కాజిగిరి సీపీఎం ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కృపాసాగర్, విజయ్‌కుమార్, సరోజ, సూర్యకుమార్ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల అందజేత

కాప్రా: కమలానగర్‌లోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేఎల్ మహేంద్ర స్టడీ సర్కిల్‌కు సీపీఐ సీనియర్ నేత వీఎస్ బోస్ గురువారం పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థుల కోసం స్టడీ మెటీరియల్స్ అందించామన్నారు. కార్యక్రమంలో కేఎల్ మహేంద్ర స్టడీ సర్కిల్ కార్యదర్శి దామోదర్‌రెడ్డి, శంకర్ రావు, నారా నర్సింహ, రాఘవేంద్రరావు, సత్యప్రసాద్, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో హైడ్రా అధికారుల పర్యటన

- మైనార్టీల గ్రేవ్ యార్డు ఆక్రమణపై విచారణ
- మేడిపల్లి తహసీల్దార్‌పై పలువురి ఫిర్యాదు



సాయిఐశ్వర్య కాలనీలో వివరాలు సేకరిస్తున్న హైడ్రా అధికారులు

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సాయిప్రియ కాలనీలో గల సర్వే నంబర్ 1,10,11లో మైనార్టీల గ్రేవ్ యార్డు సమస్యను పరిష్కరించాలని కోరుతూ పలువురు క్రిష్టియన్, ముస్లింలు హైడ్రా కార్యాలయంలో కమిషనర్ రంగనాథ్‌ను కలిసి విన్నవించారు. దీంతో సమస్యాత్మకంగా ఉన్న సాయిఐశ్వర్య కాలనీలోని గ్రేవ్ యార్డును హైడ్రా పీఆర్వో సైదులు, హైడ్రా ఎమ్మార్వో సుధా అక్కడికి చేరుకుని స్థానికులతో మాట్లాడి పలు వివరాలు సేకరించారు. అనంతరం పీర్జాదిగూడ ఆర్ఐ సత్యనారాయణ, మేడిపల్లి డిప్యూటీ తహసీల్దార్ సైదిరెడ్డిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ.. మేడిపల్లి తహసీల్దార్ హసీనా తప్పిదం వల్లే ఈ సమస్యలు తలెత్తాయని, గతంలో ఒకలా ప్రస్తుతం మరోలా సర్వేనంబర్, లేఅవుట్‌ల మ్యాప్ ఎలా మారుతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో హైడ్రా అధికారులు స్పందించి త్వరలోనే పరిష్కారం చూపి బాధితులకు న్యాయం చేస్తామని హామీనిచ్చారు.

ప్రథమ వార్షికోత్సవానికి రండి



ఎంపీ ఈటలకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం



ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ప్రతినిధులు

కీసర: నాగారం మున్సిపాలిటీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవానికి హాజరు కావాలని కోరుతూ మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి గురువారం ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆహ్వానపత్రికను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 13 నుంచి 15 వరకు పలు పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నేతలు గూడురు ఆంజన్న, కౌకుట్ల అనంతరెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతికి రండి

మల్లాపూర్: నాచారం అంబేడ్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో నాచారంలో ఈ నెల 14న నిర్వహించనున్న అంబేడ్కర్ జయంతి వేడుకలకు హాజరుకావాలని కోరుతూ విగ్రహ కమిటీ ప్రతినిధులు ఎంపీ ఈటల రాజేందర్‌కు గురువారం ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు ఏర్పుల నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి మింద్రాల స్వామి, బీజేపీ నేతలు కాటిపల్లి రవీందర్‌రెడ్డి, రాగిరి మోహన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నేతలు కో ఆర్డినేటర్ ఏర్పుల నాగరాజు, నాచారం డివిజన్ అధ్యక్షుడు శ్రీమూర్తి నాగరాజు, ఆర్.కె నాయుడు, వీర ప్రతాప్, ఉదయ్ కిరణ్‌రెడ్డి, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

నేడు కెప్టెన్ వీరరాజారెడ్డి పార్క్ దశాబ్ది ఉత్సవాలు

హబ్సిగూడ: దివంగత కెప్టెన్ వీర రాజారెడ్డి పార్క్ దశాబ్ది ఉత్సవాలు ఈనెల 11న (నేడు) నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్‌వీ శేఖర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్క్ నిర్మించి పదేళ్ల పూర్తయిన సందర్భంగా హబ్సిగూడ రవీంద్రనగర్‌లోని వీర రాజారెడ్డి పార్క్‌లో సాయంత్రం 6 గంటలకు జరిగే కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ కక్కిరేణి చేతన తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. పార్క్ అసోసియేషన్ సభ్యులు, వినియోగదారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

వల్లభ్‌నగర్‌లో స్లాట్ బుకింగ్ విధానం షురూ



స్లాట్ బుకింగ్‌ను ప్రారంభించిన డీఐజీ సైదిరెడ్డి

అల్వాల్: వల్లభ్‌నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో స్లాట్‌బుకింగ్ విధానాన్ని డీఐజీ సైదిరెడ్డి గురువారం ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఈ విధానం ద్వారా ప్రజలు తమకు అనుకూలమైన సమయంలో స్లాట్ బుక్ చేసుకోవచ్చు. రోజువారీగా 48 స్లాట్‌లుగా విభజించి రద్దీ నివారించేందుకు ఏర్పాటు చేశారు. అలాగే స్లాట్ బుకింగ్ చేయని వారికోసం సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు వాక్ ఇన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇస్తారని అధికారులు తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసి అవినీతికి ఆస్కారం లేకుండా కేవలం 10, 15 నిమిషాల్లోనే పూర్తి చేసే లక్ష్యంతో స్లాట్ బుకింగ్ సిస్టం అందుబాటులోకి వచ్చిందని టీఎన్‌జీవో ప్రధాన కార్యదర్శి ముజీదుల్లా హుస్సేన్ (ముజీబ్) తెలిపారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో అధ్యక్షుడు కృష్ణయాదవ్, వల్లభ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ మదన్‌రాజ్ తదితరులు ఉన్నారు.

సన్న బియ్యం పంపిణీ సక్రమంగా చేపట్టాలి

మల్లాపూర్: సన్నబియ్యం పంపిణీ పక్కాదారి పట్టకుండా పకడ్బందీగా అమలయ్యేలా చూడాలని దళిత జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బొజ్జ యాదగిరి కోరారు. నాచారం వీరారెడ్డినగర్‌లోని రేషన్ షాపును దళిత జన సమితి ప్రతినిధులతో కలిసి గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంపత్, రాష్ట్ర కార్యదర్శి గంగాధర్, సంపత్, కిష్టయ్య తదితరులు ఉన్నారు.



సన్న బియ్యాన్ని పరిశీలిస్తున్న యాదగిరి

అభివృద్ధి పనుల పరిశీలన



గౌతంనగర్: మల్లికార్జునగర్‌లో రూ. 42 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మల్కాజిగిరి సర్కిల్ పట్టణ కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు టి. వెంకటేశ్ యాదవ్ పార్టీ శ్రేణులతో కలిసి గురువారం పరిశీలించారు. గౌతంనగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్‌కుమార్, నాయకులు మహ్మద్ ఫరీద్, జన్నయ్య, ముత్యం యాదగిరి, బాలరాజ్‌యాదవ్, నాగరాజు, కొమురయ్య, లక్ష్మణ్, సంజీవ, చక్రవర్తి, శ్రీనివాసాచారి, శంకర్, ఇస్తారి పాల్గొన్నారు.

తప్పిన ప్రమాదం



కూలిపోయిన ఇనుప కడ్డీలు

మల్కాజిగిరి: మల్కాజిగిరి మారుతీనగర్‌లో గురువారం పెనూ ప్రమాదం తప్పింది. బిగ్‌సి షోరూం భవనాన్ని యజమాని మరమ్మతులు చేయిస్తున్నారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన గోవా (ఇనుప కడ్డీలతో) గురువారం సాయంత్రం వీచిన గాలులకు రోడ్డు మీద కూలిపోగా విద్యుత్ వైర్లు సైతం తెగిపడ్డాయి. అయితే ఆ సమయంలో రోడ్డు మీద ఎవరూ లేకపోవడంతో పెనూ ప్రమాదం తప్పింది. స్థానికుల సమాచారం మేరకు విద్యుత్ శాఖ అధికారులు కరెంట్ సరఫరా నిలిపివేశారు. ఈ ఘటనపై సంబంధిత ఏరియా ఏఈ గోపాల్‌ను వివరణ కోరగా యజమాని వివరాలు సేకరించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిమ్ ట్రైనర్ హత్య కేసు నిందితుల రిమాండ్

మేడిపల్లి: బోడుప్పల్ ఇంద్రానగర్ కాలనీలో జస్ట్‌ఫిట్ జిమ్ ట్రైనర్ ఏర్పుల సాయికిశోర్ (34) హత్యకేసు నిందితులు మల్లెల చంటితో పాటు మరో ముగ్గురిని గురువారం అరెస్టు చేసినట్లు సీఐ గోవిందరెడ్డి తెలిపారు. హత్యకు వివాహేతర సంబంధమే కారణమని పేర్కొన్నారు. చంటి పలుమార్లు సాయికిశోర్‌కు మందలించినా పద్ధతి మార్చుకుపోవడంతో అతడిని ఎలాగైనా హత్య చేయాలని చెంగిచెర్ల మండీ వద్ద చంటి చాకు కొనుగోలు చేసి తన మిత్రులతో కలిసి జిమ్‌కు వెళ్లాడు. అక్కడ డంబెల్స్‌తో సాయికిశోర్‌ను తలపై కొట్టి చంపాడు. చంటికి సహకరించిన బోడుప్పల్‌కు చెందిన ధృవకుమార్ సింగ్, శ్రీకాంత్, మల్కాజిగిరి చెందిన సాయికిరణ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

మోడ్రన్ వైకుంఠధామంగా తీర్చిదిద్దుతా


మల్లాపూర్: నాచారం ఎర్రకుంటలోని హిందూ శ్మశాన వాటికను మోడ్రన్ వైకుంఠధామంగా తీర్చిదిద్దుతామని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ అన్నారు. జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్నానపు గదులు, మరుగుదొడ్లు, అదనపు బర్నింగ్ ప్లాట్ ఫాం నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి, క్వాలిటీ డీఈ పవన్, ఏఈ వినీత్, బీఆర్ఎస్ నేత సాయిజెన్ శేఖర్, దాసరి కర్ణ, కట్ల బుచ్చన్నగౌడ్, శంకర్, రాంచందర్, వినయ్, మల్లికార్జున్‌గౌడ్, యాదగిరి, కృష్ణ, శ్రీరాములు వెంకటేశ్వర్లు, వాసు తదితరులు పాల్గొన్నారు.



వైకుంఠధామాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్, అధికారులు

ఘనంగా వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

మౌలాలి: మారుతీనగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలను గురువారం కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులను పట్టువస్త్రాలతో అలంకరించి మేళాతాళాలు, భాజాభజంత్రీలు, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. స్థానిక కార్పొరేటర్ సునీత, చంద్రోఖర్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సాంబిరెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ప్రతినిధులు శ్రీనివాస్, శివగౌడ్, రమణ, ఝాన్సీరాణి, రేఖ, రాజేశ్వరి, శ్రీనివాసయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



భిన్నమతాలకు నిలయంగా భారత రాజ్యాంగం

అల్వాల్: భిన్న మతాలకు నిలయంగా భారత రాజ్యాంగం అవతరించిందని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని మచ్చబొల్లారం కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్ అన్నారు. మచ్చబొల్లారం డివిజన్ తుర్కపల్లిలో 'జై భీమ్, జై బాపు, జై సంవిధాన్' కార్యక్రమంలో భాగంగా బాపు, అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు గురువారం పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మతతత్వ బీజేపీ భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నాయని, కలిసికట్టుగా పోరాడి అంబేడ్కర్ అందించిన రాజ్యాంగాన్ని పూర్తి స్థాయిలో ప్రజలకు అందేలా కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్‌రెడ్డి, నాయకులు బొబ్బిలి సురేందర్‌రెడ్డి, శేఖర్, ఉదయ్‌కుమార్, మధు, వెంకటేశ్, దేవేందర్, వివి.రావు, శకుంతల నాయుడు, కవిత, అరుణ, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.



తుర్కపల్లిలో కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా ప్రపంచ హోమియో దినోత్సవం



హనీమన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

రామంతాపూర్ : ప్రభుత్వ హోమియోపతి మెడికల్ కళాశాల బోధనాసుపత్రిలో గురువారం ప్రపంచ హోమియో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలోని హోమియో వైద్యం సృష్టికర్త డాక్టర్ హనీమన్ విగ్రహానికి కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వీసీ నందకుమార్‌రెడ్డి, ఆయుష్ డైరెక్టర్ హైమావతి, మాజీ కేంద్ర మంత్రి కె.వేణుగోపాలచారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కళాశాల ఆవరణ నుంచి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వరకు హోమియో వాక్ నిర్వహించారు. అనంతరం ప్రముఖ హోమియో వైద్యులు రామంతాపూర్ ప్రభుత్వ హోమియో ఆసుపత్రి భవన నిర్మాణ దాత డాక్టర్ సోహన్‌సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆయుష్ అదనపు డైరెక్టర్ డాక్టర్ లింగరాజు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

బోడుప్పల్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బోడుప్పల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి అన్నారు. బోడుప్పల్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన 'జై బాపు, జై భీం, జై సంవిధాన్ అభియాన్' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి, రూ.2 లక్షల రుణ మాఫీ, రైతు భరోసా పథకం, సన్న ధాన్యానికి రూ 500 బోనస్, రూ. 500 గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఆత్మీక భరోసా, రైతులకు ఉచిత విద్యుత్ పథకాలపై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిద్దామన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు కొత్త ప్రభాకర్‌గౌడ్, విశ్వంగుప్తా, నేతలు కొత్త చందర్‌గౌడ్, రాసాల వెంకటేశ్‌యాదవ్, గుర్రాల వెంకటేశ్ యాదవ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, దానగల్ల యాదగిరి, కుర్రి శివశంకర్, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

కుషాయిగూడ: భారత రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యతని మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలేపాక అంజయ్య, కోఆర్డినేటర్ సీతారాం రెడ్డి పేర్కొన్నారు. 'జై బాపు, జై భీమ్, జైసంవిధాన్' కార్యక్రమంలో భాగంగా మంగాపురం, కృష్ణానగర్, హెచ్‌బీకాలనీ ఫేస్ వన్‌లో గురువారం పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో నేతలు శ్రీనివాస్ ముదిరాజ్, నిక్కి, సురేశ్‌గౌడ్, మహేందర్, సమ్మయ్య, టిట్లు, మల్లేశ్, జానీ యాకూబ్, రాజు, సతీశ్, గణేశ్, సునీత, రజిత, శిరీషా, రాణి పాల్గొన్నారు.



పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

చలివేంద్రాల ప్రారంభం



అల్వాల్‌లో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో అల్వాల్ డివిజన్ ఐజీ చౌరస్తా, కొత్తబస్తీలోని పీజేఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, నాయకులు డోలి రమేశ్, ఢిల్లీ పరమేశ్, యాదగిరిగౌడ్, శోభన్‌బాబు, సాజిద్, శరణగిరి, అరవింద్, పులి రాజేందర్, పోచయ్య, మహేంద్ర, పవన్, రహ్మత్, అరుణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ కాలనీలో..

కుషాయిగూడ: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో బీఆర్ఎస్ నేత మహ్మద్ రిజ్వాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లైంగికదాడి నిందితుడిని కఠినంగా శిక్షించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న ఐద్వా ప్రతినిధులు

మౌలాలి: బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో మౌలాలి పీఎస్ఆర్ కాలనీలో గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి వినోద, మల్కాజిగిరి మండల కార్యదర్శి మంగ మాట్లాడుతూ.. ఇటీవల మైనర్లపై తరచూ లైంగికదాడులు జరగడం దారుణమన్నారు. బాధిత మహిళా కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉండాలని, ప్రభుత్వోద్యోగం, ఇల్లు మంజూరు చేయాలని, బాధిత చిన్నారికి ఉచితంగా ఉన్నత చదువులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, నజీమా, అనిత, షాహిన్, పద్మ, నరసమ్మ, అంజమ్మ, లక్ష్మి, ఫౌజియా తదితరులు పాల్గొన్నారు.

నీళ్లిలా..తాగేదెలా..?

- మంగాపురంలో డ్రైనేజీ లీకేజీ
- మంచినీటి పైపులైన్‌లో కలుస్తున్న మురుగు
- నెలరోజులుగా కలుషిత నీరే సరఫరా



తాగునీటి పైప్‌లైన్‌లోకి చేరుతున్న మురుగు

కుషాయిగూడ: మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్, మంగాపురం కాలనీ, వేంకటేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లో తాగునీరు కలుషితం అవుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. డ్రైనేజీ లేన్ లీకేజీతో మురుగునీరంతా మంచినీటి పైప్‌లైన్‌లోకి చేరి నెల రోజులుగా సరఫరా అవుతోంది. దీంతో వాటిని తాగిన ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఈ విషయమై జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కలుషిత తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.



సమస్యను చూపుతున్న కాలనీవాసులు



సరఫరా అయిన కలుషిత జలాలు